# మృగజలం

— 'మోహిని'




"బానిసత్వం వితనాడనంతవరకూ మీ స్త్రీ జాతికి విముక్తి లేదు" అంటూ రమణమూర్తి తను అప్పటివరకు చదువుతున్న వార్తా పత్రికను మడిచి డ్రాయరులో పడేసాడు.

రమణమూర్తి నాకొలీగ్.

"విషయం ఏమిటి" అన్నాను నేను ఉత్సుకతతో.

"కట్నం డబ్బులు చాలలేదని ఓ మహాను భావుడు పెళ్ళాన్ని పుట్టింటికి పంపించివేస్తే ఆమె ఆత్మహత్యకి తలపడిందట."



"కట్టుకున్న భర్తే తిరస్కరిస్తుంటె ఏ స్త్రీ అయినా ఏం చేయగలుగుతుంది."

"అలా అనుకోబట్టి పురుషజాతి మీ మీద తమ ఆధిక్యతని ప్రదర్శించగలుగుతూంది" అన్నాడు రమణమూర్తి ఆవేశంగా.

అతనిలో ఆ గుణమే నన్ను ఆకర్షిస్తుంది.

రమణమూర్తికి ఇరవై ఎనిమిదేళ్ళ వయసు వుంటుంది. ఇంకా పెళ్ళి కాలేదు. సరళ స్వభావి. స్ఫురద్రూపం కలిగి చక్కని అలవాట్లతో ఎప్పుడూ ఉత్సాహంగా వుంటాడు.

ఏ విషయం గురించి అయినా మాట్లాడేటప్పుడు దాని పూర్వాపరాలు క్షుణ్ణంగా యోచించి సబబైన అభిప్రాయం వ్యక్తపరచటం అతనిలోగల ప్రశంశ నీయమైన అలవాట్లలో ఒకటి.

అతనికి స్త్రీ జాతిపట్ల గౌరవం ఎక్కువ. స్త్రీ జాతిని కించపరిచే పురుషులపట్ల అతను తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తుంటాడు.

అయితే ఈ సమాజంలో స్త్రీ నేడు అనేక రకాలుగా పురుషాధిక్యతకి గురి అవుతూందంటె, అందుకు స్త్రీలో గల బానిసతత్వం కారణం అని అతని అభిప్రాయం.

తాను పురుషుడు అయివుండి కూడా పురుష వైఖరిని ఏనాడూ ఈ విషయంలో సమర్ధించింది లేదు.

స్త్రీలు ప్రకృతి సహజంగా అమాయకులని, అందునా మన సమాజంలో వారికి రక్షణ తక్కువని, అలాంటివారిని తమ స్వార్థ ప్రయోజనాలకి వాడుకోవటం అమానుషం అని అతను తరచూ వాదిస్తూ వుంటాడు.

అయితే ఈ విషయంలో నా అభిప్రాయం భిన్నంగా వుండేది.

ఈ సువిశాల ప్రపంచంలో ఎక్కడో ఓ స్త్రీ ఏదో అన్యాయానికి గురిఅయితే, మొత్తం పురుష జాతినంతా దుయ్యబట్టటం సబబుకాదనీ, అసలు స్త్రీ స్వాతంత్ర్యం, పురుషాధిక్యత లాంటి అంశాలపై చర్చించటం, వ్యాసాలు వ్రాయటం నేడు ఫ్యాషన్ అయిపోయిందని, అంతేకాక గతంలో కంటె నేటి ఆధునిక కాలంలో స్త్రీ అన్ని రంగాలలో ముందంజ వేస్తూందంటె అందుకు కారణం పురుషుల సహకారం వుండటంవల్లనేనని నేను వాదించేదాన్ని.

"ఎన్ని రంగాలలో ముందంజవేసినా స్త్రీలు తమ మనుగడ సాగించటం కోసం ఇంకా పురు

## వనిత మాటల కొలువు 123

సరైన సమాధానం :

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 గ | 15 దా | ధ | 16 రు | 17 డు | ■ | 2 ద | 18 రి |
| 3 జ | ర | ■ | 4 చి | రు | 19 గ | డ | ము |
| 5 ప | ము | 20 క | ■ | 6 మ | ద | ని | ■ |
| తి | ■ | 7 యు | 21 తి | ■ | ■ | వే | ■ |
| 8 న | 22 యు | గా | ర | 23 మం | ■ | 9 లు | 24 పా |
| 10 గ | త | ము | ■ | ఘ | ■ | ■ | ప |
| 11 ర | న | ■ | 12 గో | మే | 25 ధి | 26 క | ము |
| 13 ము | ము | క్షు | వు | ■ | 14 వి | పా | ■ |

ఈ సమాధానంతో సరిపోయే సమాధానం రాసిన వారు :

1. కె. కామేశ్వరి, భోపాల్ 2. పి. రంగమణి, కొత్తగూడెం 3. టి. రాజేశ్వరీబాయ్, పామిడి 4. కె. ప్రణీత, వరంగల్ 5 వి. సావిత్రి, ఈమని 6. పి. ఆదిలక్ష్మి, నెల్లూరు 7. శారద, నల్గొండ 8. ఎస్. భారతి, జమ్షెడ్‌పూర్ 9. ఎమ్. జానకి, కడప 10. కె. ముత్యాలు, తాడేపల్లిగూడెం 11. కె. లక్ష్మితులసి, నందివెలుగు 12. ఎ. హైమవతి, నందివెలుగు 13. టి. అహల్యాదేవి, హనుమకొండ 14. కె. లక్ష్మి భ్రమరాంబ, మల్లంపేట 15. ఎస్. విజయలక్ష్మి, మడమనూరు 16. టి. సరస్వతీబాయి, పామిడి 17. టి. విజయలక్ష్మిబాయి, పామిడి.

బహుమతి మొత్తం రూ. 200 లు వీరికి సమానంగా పంచి అందజేయబడుతుంది.

షులపై ఆధారపడివున్నారు. అలాంటి పురుషుల అహంకారానికి, ఆధిక్యతకి తల వంచినంత కాలం స్త్రీలను స్వతంత్రులుగా భావించలేము'' అని రమణమూర్తి వాదించాడు.

''సిద్ధాంత రీత్యా మీరు చెప్పింది సరి అవునేమో కానీ విద్య, ఉద్యోగం లాంటి విషయాలలో తన అభిరుచికి తగినట్టుగా, ఆశించినవి సాధించిన స్త్రీ వ్యక్తిగతంగా స్వేచ్ఛ పొందినట్లే గదా'' అన్నాను నేను.

''అలా అని తమని తాము స్త్రీలు మభ్యపెట్టుకుంటున్నారు. పురుషులు కూడా కావాలని స్త్రీలకి అలాంటి భ్రమ కలగ చేస్తున్నారు. కానీ వాస్తవం ఏమంటే, చదువుకుని ఉద్యోగంచేసే స్త్రీలు మరింత బానిసత్వానికి అలవాటు పడుతున్నారు. అలాంటి తత్వం పెరగటంతో పురుషుడికి ఆమెను మరింత దోపిడికి గురిచేయటానికి అవకాశం లభిస్తుంది.''

''ఎలా....?

''నేటి స్త్రీ ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగం చేస్తూ కూడా తన భర్తకంటె ఏ రకంగానూ తక్కువ కాకపోయినప్పటికి, తను జీవితంలో స్వేచ్ఛగా వ్యవహరించలేకపోతూంది. ప్రతి చిన్న విషయంలో కూడా భర్త అంగీకారం పొందటం అవసరం అవుతూంది. భర్త అంగీకారం లభించని సందర్భంలో తాను మనసులోనే మధనపడి పరిస్థితికి రాజీపడుతూ మరింత బానిసత్వంలో బ్రతుకు ఈడుస్తూంది. అలాంటప్పుడు ఎంత చదివి ఏం ప్రయోజనం'' అన్నాడు రమణమూర్తి సూటిగా.

''అలాంటి ప్రతిబంధకాలు కొందరి విషయంలో ఉన్నాయేమో కానీ, నేడు ఉద్యోగం చేస్తున్న వారిలో అధిక శాతం పరిపూర్ణమైన ''వ్యక్తి స్వేచ్ఛ'' కలిగివున్నారు'' అని నేను వాదించాను.

''ఎవరి విషయమో ఎందుకు మీకు మీరు పూర్తి స్వేచ్ఛ కలిగివున్నట్టు భావిస్తున్నారా'' అన్నాడు రమణమూర్తి.

''అవును నేను నా అభిరుచికి తగిన విధంగా స్వేచ్ఛగా వ్యవహరించగలను. మా ఇంటిలో నాకని పూర్తి స్వాతంత్ర్యం వుంది'' అన్నాను.

''అలా అని మీరు అనుకుంటున్నారు. మీరు కూడా మీ భర్తకి తల ఒగ్గి బానిసత్వం చేస్తున్నారని చెప్పటానికి నావద్ద ఆధారాలున్నాయి.''

''ఎలా?''

''గత నెల మన హెడ్‌క్వార్టర్సుతో జరిగిన బడ్జెట్ సమావేశానికి మన మేనేజరుగారు ఢిల్లీ వెళుతుంటే ఆయనకి సహాయకులుగా మన సెక్షనులో ఇద్దరిని ప్రపోజ్ చేసారు. వారిలో మీరు ఒకరు. అయితే మీరు అయిష్టం వ్యక్తం చేయగా మరొకరిని మీ స్థానంలో పంపారు. అప్పుడు మీరు ఒకసారి ఢిల్లీ వెళ్ళాలని నాకూ వుంది. కానీ మా వారు ఒప్పుకోలేదు'' అని అన్నారు నిజమేకదా.''

''నిజమే'' అన్నాను నేను జరిగింది గుర్తు తెచ్చుకుంటూ.

''మరి దీన్ని ఏమంటారు. పురుషాధిక్యతకి తలవంచటం అనరూ—?''

''—'' నేను ఆలోచించసాగాను.

''చదువుకుని ఉద్యోగం చేస్తూ ఆర్ధికబలం కలిగినవారు కూడా తమ బానిసతత్వాన్ని విడనాడక పోతే స్త్రీ జాతికి విముక్తి లభించేదెప్పుడు?''

''— — —''

''కనీసం మీలాంటివారు అయినా ఈ విషయంలో ధైర్యంగా వ్యవహరించి ఈ వ్యవస్థలోని లోపాలని సవరించాలి'' అన్నాడు రమణమూర్తి కర్తవ్యం బోధిస్తున్నట్టుగా.

''ఎలా—''

''సింపుల్ ! పోరాటం ద్వారానే ఏదైనా సాధించుకోగలం. మన దేశానికి స్వాతంత్ర్యం పోరాటం ద్వారానే సిద్ధించింది.''

''పోరాటం అంటే?'' అన్నాను నేను.

''తిరుగుబాటు.''

''కొంచెం వివరంగా చెప్పండి.''

''ఇతరుల విషయం వదిలిపెడితే, చదువుకుని ఉద్యోగంచేస్తూ ఆర్ధికబలంకల స్త్రీలు ఏ రకంగానూ పురుషులకంటె తక్కువ కారు. ఆలోచనా జ్ఞానం కలిగివున్న కారణంగా ప్రతి విషయంలోనూ తాను స్వేచ్ఛగా వ్యవహరించటం నేర్చుకోవాలి. మనిషి మరో మనిషికి బానిసగా పడివుండటం అంత హేయమైనది మరొకటి లేదు. సభ్యసమాజంలో అన్నివర్గాలూ బానిసత్వాన్ని నిరశిస్తుంటే మన దేశంలో స్త్రీలు ఇంకా బానిస బ్రతుకునే కోరుకుంటున్నారు.

అతను చెప్పింది నేను అర్ధంచేసుకోసాగాను.

''సామాజిక పరిస్థితులు, ఆర్ధిక పరిస్థితులు అనుకూలంగా లేక మనుగడకోసం మరొకరి వయిన బానిసలా బ్రతికేవారికి మార్గం లేకపోవచ్చు. కానీ ఆలోచనా జ్ఞానం కలిగి బాధ్యతగల ఉద్యోగం చేస్తూ నెలసరి ఆదాయం కలిగివున్న స్త్రీలు కూడా భర్తలకి దాస్యం చేయటం సహించరాని విషయం. ముందుగా ఇలాంటి వారినుంచి తిరుగుబాటు మొదలు అయితే క్రమంగా స్త్రీ జాతిలోని మిగిలిన వర్గాలవారు తాము కోల్పోతున్నదేమిటో తెలుసుకోగలుగుతారు. అప్పుడు కానీ తరతరాలుగా పురుషులలో గల అహంకార భావాలు అణిచివేయటం సాధ్యంకాదు.''

*

రమణమూర్తిలో గల ఈ ఆదర్శ భావాలు నాకు నచ్చాయి. నేను ఎరిగిన వ్యక్తులలో ఎవరూ స్త్రీ గురించి ఇంతగా స్పందించినవారు లేరు.

నా తండ్రి మమ్ములను ఎంత ప్రేమగా పెంచినా తన భార్యని, అనగా నా తల్లిని అనేక విషయాలలో హింసించటం నేను ఎరుగుదును.

నా అన్నయ్య తనకి నచ్చిన అమ్మాయి దొరికే వరకూ ఎన్నో పెళ్ళిచూపులు చూసి ఆడదంటే అమ్ముడుపోయే వస్తువులా భావించిన అతని తత్వం నాకు తెలుసు.

తనకి నచ్చిన బట్టలు మాత్రమే ధరించమనే నా భర్త నైజం నాకు తెలుసు.

ఆడది అంటె మగవాడికి ఆనందం కలిగించే వస్తువు అన్న ధోరణిలో మాట్లాడే నాకొలీగ్స్ తత్వం నేనెరగనిదికాదు.

అయితే రమణమూర్తిలో ఇలాంటి వారికి భిన్నమైన ధోరణి అగుపించటంతో, నాకూ తెలియకుండానే అతనిపై నాకు ఆరాధనాభావం పెరగసాగింది.

అనతి కాలంలోనే నాకూ అతను అతి ముఖ్యమైన స్నేహితుడూ అయిపోయాడు.

క్రమంగా అతని సహచర్యంలో నేను జీవితంలో కోల్పోతున్న దేమిటో తెలుసుకోగలిగాను.

కోల్పోయిన దాన్ని తిరిగి పొందటంలో నేను జీవితంలో కోల్పోతున్నదేమిటో తెలుసుకోగలిగాను.

కోల్పోయినదాన్ని తిరిగి పొందటంలో అతని సలహా ఎప్పుడూ. నాకు ఆమోద యోగ్యంగానే వుండసాగింది.

నా అభిరుచి మేరకూ కావాలనుకున్నది సాధించుకోవటంలో ఎంత ఆనందం, ఎంత తృప్తి వున్నాయో అనుభవ పూర్వకంగా తెలిసివచ్చాయి.

ఇంతకాలం నేను స్తబ్దుగా ఎలా పడివున్నానా అని నాకే ఆశ్చర్యం కలగసాగింది.

నా వ్యక్తిత్వం నిలబెట్టుకుంటూ జీవితంలో నేను స్వేచ్ఛగా వ్యవహరించ గలుగుతున్నందుకు నాకు గర్వంగా వుంది.

ఇప్పుడు నాకు—

నా నెల జీతంపై పూర్తి హక్కులు వున్నాయి. నా సంపాదన అంతా నా పేరున విడిగా బ్యాంకులో వేసుకుంటున్నాను.

నా భర్త తన చెల్లెలు పెళ్ళికోసం ధన సహాయం కోరినప్పుడు, అలాంటి సహాయం చేయటం నాకు



## అద్దంలో నెమలి

కావలసిన వస్తువులు: అద్దం, డిజైను, నల్ల పెయింట్, బ్రష్‌లు, తగరం పేపర్లు.

చేయవలసిన విధానం: ఫొటోల్ని ఆల్బమ్‌లలో అతికించుకోవటం అలవాటు అయ్యాక, వాటిని ఫ్రేములు కట్టించుకోవటం పాత ఫ్యాషన్ అయిపోయింది. ఫ్రేములోంచి కూడా పాత ఫొటోల్ని తీసి ఆల్బమ్‌లలో అతికించినవారికి,



వాటినేం చెయ్యాలన్న సమస్య ఎదురవుతుంది. వాటిని అందమైన అలంకరణ వస్తువులుగా రూపకల్పన చేసుకోవటం చాలా సులువైన పనే! దీనికి పెద్దగా డ్రాయింగ్ లేకపోయినా ఫర్వాలేదు.

ముందుగా మంచి డిజైనును ఎంచుకోండి. పై ఫొటోలో నెమలిని ఉదాహరణగా తీసుకోండి. ముందుగా ఆ నెమలి బొమ్మని అద్దం క్రింద ఉంచుకొని, రెండోవైపున బ్రష్‌తో ట్రేస్ చేయండి. నెమలి ముక్కు, తలపై ఈకలులాంటి చిన్న, చిన్న డిటైల్స్‌ను కూడా జాగ్రత్తగా ట్రేస్ తీయటం మరువవద్దు. ట్రేసింగ్ పూర్తయ్యాక, బొమ్మ గీయగా మిగిలిన అద్దమంతా నల్లటి రంగును పూయండి. ఇలా చేయటంవల్ల నెమలి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. పెయింట్ పూర్తిగా ఆరిన తర్వాత, నెమలి తలపై ఒక రంగు, ఫించంపై మరొక రంగు ఇలా మీ అభిరుచినిబట్టి రంగు, రంగుల తగరాల్ని అతికించండి. తరవాత నెమలి బొమ్మనంతా కవర్ చేసేటట్లుగా తెల్ల తగరం పేపరును అతికించండి. నల్లటి రంగుపై తెల్లటి తగరం పేపరును అతికించండి. నల్లటి రంగుపై తెల్లటి తగరం చాలా రమ్యంగా ఉంటుంది.

ఈ పని అంతా అయ్యాక ఆ అద్దాన్ని ఫ్రేముకు బిగించి, డ్రాయింగ్ రూంలో తగిలించండి.

—ఎస్. లీలావతి

ఇష్టంలేదని నేను నిస్సంకోచంగా చెప్పగలిగాను.

నా భర్త తన తల్లిదండ్రులను తెచ్చి మా ఇంటిలో వుంచుకుంటానన్నప్పుడు నా అయిష్టతను నేను స్పష్టంగా వ్యక్తపరిచాను.

ఆఫీసులో కూడా మాపై అధికారులతో పోరాడి ఉద్యోగినులకోసం ప్రత్యేకమైన "లంచ్ రూమ్", విశ్రాంతి గది ఇంకా మరికొన్ని ఇతర సౌకర్యాలు సాధించగలిగాను.

నాలో ఏర్పడిన ఈ మార్పుకి, నేను పెంపొందించుకున్న ధైర్యసాహసాలకి నాతోటి ఉద్యోగులు ప్రశంసించటమే కాక, అనేక విషయాలలో నన్ను ఆదర్శప్రాయంగా భావించసాగారు.

ఇప్పుడు నేను ఢిల్లీ, బొంబాయి లాంటి నగరాలకూ మా ఆఫీసు పనిమీద నా భర్త అనుమతితో నిమిత్తం లేకుండా స్వేచ్ఛగా వెళ్ళి రాగలుగుతున్నాను.

రమణమూర్తి సహచర్యంతో నేను పొందిన మానసిక వికాసం, ధైర్యసాహసాలు, తెగింపు మరోరకంగా నేను పొందలేకపోయి వుండేదాన్ని.

అయితే —

ఈ మధ్యకాలంలో రమణమూర్తికి నాకు మధ్య అక్రమ శారీరక సంబంధం వుందన్న అపవాదు ప్రచారం అయిపోయింది.

"అపవాదులకు భయపడటం భీరువుల లక్షణం" అని అతను అంటె —

నేను "భీరువు"ను కాదని పదిమందీ గ్రహించేలా, ఆ అపవాదును లక్ష్యపెట్టలేదు.

అంతేకాక —

ఈ అపవాదు కారణంగా కుటుంబ ప్రతిష్ఠ దెబ్బ తింటూందని, అందువల్ల తన చెల్లెలు పెళ్ళి సంబంధాలు వెనక్కి పోతున్నాయని, రమణమూర్తితో చనువుగా వుండటం తగ్గించుకోమన్నప్పుడు, నా భర్తతో నాకు పెద్ద ఎత్తున ఘర్షణ జరిగింది.

"అలాంటి సంకుచిత మనస్తత్వం గల భర్తతో కాపురం చేయటం అవమానం" అని రమణమూర్తి అంటె—

నా భర్తకు నేను విడాకుల పత్రం వ్రాసి ఇచ్చి, ఇరవైనాలుగు గంటలలో నా సామాను సర్దుకుని వచ్చి రమణమూర్తి రూములో చేరిపోయాను. అతను నన్ను సాదరంగా ఆహ్వానించగా, చీకటి నుంచి వెలుగులోకి పయనించినంతగా ఆనందించాను.

ఆ తరువాత కొద్దిరోజులకే నా భర్త మరొకరిని వివాహం చేసుకుంటే అతనికంటె నేను ఏ విషయంలోనూ తీసిపోలేదు అని చెప్పటానికన్నట్టుగా—

"మనిద్దరం పెళ్ళి చేసుకుందాం" అన్నప్పుడు రమణమూర్తి ఉపేక్షించినా నేను బాధపడలేదు.

కానీ ఆ తరువాత నేను గర్భవతినైనప్పుడు కూడా నన్ను పెళ్ళిచేసుకోవటానికి రమణమూర్తి సిద్ధంకానందువల్ల జీవితంలో మొదటిసారి అతనిపై నాకు కోపం, అసహ్యం కలిగాయి.

వెంటనే నా సామాను సర్దుకుని రమణమూర్తి రూమునుంచి బయటకు వచ్చేసాను.

ఆ మరునాడే నర్సింగ్‌హోమ్‌లో చేరి "ఎబార్షన్"! చేయించుకున్నాను.

*

ఇదంతా గతం ఇప్పుడు నేను జీవితంలో ఒంటరిదాన్ని. నాకెవరూ స్నేహితులు లేరు. నేను ఎవరితోనైనా స్నేహంగా వుండబోయినా అవతలివారు అందుకు అవకాశం ఇవ్వటంలేదు.

నా బంధువర్గంవారంతా నన్ను అసహ్యించుకుంటున్నారు.

నేను చెడిపోయిన స్త్రీననే ముద్ర పడిపోయింది.

ఆ ముద్రను చెరిపివేయటం నాకు ఈ జీవితకాలంలో సాధ్యపడదని తెలుసుకున్నాను.

ఒకప్పటి నా భర్తకి ఇప్పుడు ఇద్దరు పిల్లలు.

రమణమూర్తి బోలెడంత కట్నం తీసుకుని ఓ సంపన్నుడి కుమార్తెను పెళ్ళి చేసుకున్నాడు.

నాకు వయసు పైన పడుతున్నకొలదీ జీవితంలో మునుపటి ఉత్సాహం వుండటంలేదు.

నేనెవరికోసం బ్రతుకుతున్నానో నాకే అర్థం కానంత అయోమయంగా వుంది నా స్థితి.

ఈ స్థితిలో నేను జీవితంలో ఎక్కడ ఎలా మోసపోయానో అర్థం అయిపోయింది. □



## శుభ్రంగా....!

"మీ కొట్లో డి. డి. టి. వుందా?"

"ఉంది."

"నల్లుల మందు వుందా?"

"ఉంది.!'

"టిక్-టొంటీ వుందా?"

"వుంది. ఇంతకీ నీకేం కావాలి?" విసుగ్గా అడిగాడు పదేళ్ల రాముని దుకాణం యజమాని.

"అయితే శుభ్రంగా చేతులు కడుక్కొని పది పైసలు వేరుశనక్కాయలు ఇవ్వండి"



## అందులోంచే....

"మీ రెండవ నవల ఇతివృత్తానికి ప్రేరణ ఎలా కలిగింది?" అనడిగింది ఓ యువ జర్నలిస్ట్ మొదటి నవలతోనే పేరు పొందిన రచయిత్రిని.

"నా మొదటి నవల ఆధారంగా తీసిన సినిమా నుంచి" సమాధానం చెప్పిందా ప్రముఖ రచయిత్రి.